గుడిమల్కాపూర్‌లో ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీడీని ఆవిష్కరించిన సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, సినీహీరో జొన్నలగడ్డ సిద్ధు

# రక్షణ కోసమే నిబంధనలు

## సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

కార్వాన్, ఫిబ్రవరి 13: ప్రభుత్వం విధించిన ట్రాఫిక్ నిబంధనలు వాహనదారుల రక్షణ కోసమేనని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసం-2024లో భాగంగా గుడిమల్కాపూర్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ కూడా తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడపాలని.. అప్పుడే ప్రమాదాలు నివారించగలమన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీహీరో జొన్నలగడ్డ సిద్ధు మాట్లాడుతూ.. వాహనచోదకలు కచ్చితంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. తాను కాలేజీ విద్యార్థిగా ఉన్న సమయంలో రెండుసార్లు ప్రమాదానికి గురయ్యానని, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ వల్ల ఒకసారి, కారు ప్రయాణంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడంతో మరోసారి ప్రమాదం నుంచి బయట పడ్డానని తెలిపారు. ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యువత, డ్రైవర్లు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైంగికదాడి కేసులో ఐదేండ్ల జైలు

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): తుకారాంగేట్ పీఎస్ పరిధిలో నమోదైన లైంగికదాడి కేసులో నిందితుడు డి.ప్రవీణ్‌కుమార్‌కు ఐదేండ్ల జైలు శిక్ష, ఐదువేల జరిమానా విధిస్తూ 12వ అదనపు జిల్లా కోర్టు జడ్జి టి.అనిత మంగళవారం తీర్పు ప్రకటించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.రాంరెడ్డి కథనం ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన గురుకుల కళాశాల విద్యార్థి పట్ల నిందితుడు అసభ్యంగా ప్రవర్తించి, లైంగికదాడికి పాల్పడినట్టు బాధితురాలు 2020లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కోర్టు విచారణలో నేరం రుజువు కావడంతో శిక్ష విధించారు.

# చంద్రయ్య పాత్రపై చర్చ

## భూవివాద పరిష్కారాల్లో చక్రం తిప్పిన అధికారి

**హెచ్ఎండీఏలో అవినీతికి ఆజ్యం పోసిన తీరుపై ఏసీబీ విచారణ..!**

సిటీబ్యూరో, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన హెచ్ఎండీఏ మాజీ ప్లానింగ్ డైరెక్టర్ శివబాల కృష్ణ విచారణతో అవినీతి పుట్ట పగులుతోంది. శివబాలకృష్ణ అక్రమాల్లో పలువురు అధికారులకూ భాగస్వామ్యం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. శివబాలకృష్ణ మంజూరు చేసిన అనుమతుల్లో చాలా వాటిలో హెచ్ఎండీఏ సెక్రటరీగా ఉన్న చంద్రయ్య ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిసింది. ఈ క్రమంలో చంద్రయ్య పాత్రపై ఏసీబీ అధికారులు విచారణ చేయనున్నారు. దీనిపై ప్రస్తుతం హెచ్ఎండీఏలో ప్రధాన చర్చ జరుగుతోంది. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తర్వాత అధికారం కార్యదర్శికే ఉంది. దీంతో ఆయన అన్ని విభాగాల్లోనూ తన అధికారాన్ని ఏ విధంగా ఉపయోగించి.. ఎవరికి ఎలాంటి మేలు చేశారన్న దానిపై కూపీ లాగే పనిలో ఏసీబీ అధికారులు ఉన్నట్లు సమాచారం. శివబాలకృష్ణ అంశంలో అధికారుల పాత్రతో పాటు ఆయన కింది స్థాయిలో ఉన్న అధికారులు భవన నిర్మాణ అనుమతులు, లే అవుట్ల అనుమతుల్లో ఎలా వ్యవహరించారన్న విషయంపై కూడా విచారించే పనిలో ఏసీబీ నిమగ్నమై ఉన్నట్లు తెలిసింది.

### భూ వివాదాలపై హియరింగ్..

రెవెన్యూ శాఖ నుంచి డిప్యుటేషన్‌పై హెచ్ఎండీఏ కార్యదర్శిగా వచ్చిన చంద్రయ్య.. భూ వివాదాలకు సంబంధించి ప్రత్యేకంగా వాదనలు విని, నిర్ణయాలు తీసుకునే అధికారం ఆయనకు ఉన్నది. ఈ అవకాశాన్ని ఆయన తనకు అనుకూలంగా మార్చుకున్నట్లుగా హెచ్ఎండీఏ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. హెచ్ఎండీఏ పరిధిలోని భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు తరచూ ఇరు పార్టీలైన దరఖాస్తుదారు, ఫిర్యాదు దారులతో హియరింగ్ నిర్వహించారు. ఇక్కడే తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. హియరింగ్ నిర్వహించే ముందు.. ఇరు పార్టీలకు నోటీసులు జారీ చేసే విషయంలోనే ఆయన తనకు అనుకూలంగా ఉన్న వారికి నోటీసు పంపి, మరో పార్టీకి నోటీసు అందకుండా చేసి, ఆ వివాదంపై వాదనలను పూర్తయ్యాయని నివేదిక సిద్ధం చేసి, తాను అనుకున్న వారికే హక్కులు ఇచ్చే వారన్న ఆరోపణలు ఉన్నాయి. కాగా.. ఓ భూ వివాదానికి సంబంధించిన అంశాన్ని ఏసీబీ పరిశీలిస్తుండగా చంద్రయ్య పాత్ర బయటకు వచ్చింది. హెచ్ఎండీఏ పరిధిలో చేపట్టే భవన నిర్మాణ ప్రాజెక్టు, లే అవుట్ ప్రాజెక్టు విషయంలో దరఖాస్తుదారుల తరపున లైజనింగ్ చేసే వారని, హెచ్ఎండీఏలో అత్యంత కీలకమైన ప్రణాళికా విభాగం, రెవెన్యూ విభాగాల్లో ఎక్కువగా చొరవ చూపిస్తే.. ఉన్నతాధికారులకు సంపూర్ణ సహకారం అందించే వారని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

# నకిలీ పాస్‌పోర్టు కేసులో..

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : నకిలీ పాస్‌పోర్టు కేసులో 12వ నిందితుడిగా నమోదైన కరీంనగర్‌కు చెందిన చాంద్‌ఖాన్ కోర్టు ఎదుట లొంగిపోయాడు. తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం మంగళవారం 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరయ్యాడు. జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తూ.. మెజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నిందితుడిని అధికారులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. 13వ నిందితుడు పర్తిబన్ మరియప్పన్‌ను రెండోసారి రెండురోజుల పాటు కస్టడీకి తీసుకుని అధికారులు విచారించిన విషయం తెలిసిందే. కస్టడీ సమయంలో సేకరించిన సమాచారం మేరకు చెన్నైకి చెందిన ఏజెంట్ గ్జేవియర్‌ను అధికారులు అదుపులోకి తీసుకోనున్నారు. చాంద్‌ఖాన్, పర్తిబన్ మరియప్పన్‌లు మాత్రమే రిమాండ్ ఖైదీలుగా జైలులో కొనసాగుతున్నారు.

## శివనవీన్‌కుమార్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తి

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : అక్రమ ఆస్తుల కేసులో హెచ్ఎమ్‌డీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ సోదరుడు శివ నవీన్‌కుమార్ తరపు బెయిల్ పిటిషన్‌పై మంగళవారం ఏసీబీ కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. బెయిల్ మంజూరు చేయవద్దని ఏసీబీ పీపీ అభ్యంతరం తెలిపారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో సాక్షుల విచారణ పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు. నవీన్ అక్రమ ఆస్తుల వివరాలను, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పత్రాలను సేకరిస్తున్నారని కోర్టుకు తెలిపారు. అధికారుల విచారణ పూర్తయ్యిందని, పత్రాలను స్వాధీనం చేసుకున్నారని న్యాయవాది కోర్టుకు తెలిపారు. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని కోరారు. శివబాలకృష్ణ బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు సోమవారం తిరస్కరించిన విషయం తెలిసిందే. బెయిల్ మంజూరుకు సంబంధించిన ఉత్తర్వులను కోర్టు బుధవారం జారీ చేయనున్నది.

# నిజాం వారసుడికి బెదిరింపులు

## ఫిలింనగర్ పీఎస్‌లో కేసు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 13: నిజాం మనవడికి సంబంధించిన ఆస్తులను కాజేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులు తమను బెదిరింపులకు గురిచేస్తున్నారంటూ ఆయన కుటుంబ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఓ వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. మణికొండ సమీపంలోని డైమండ్ హిల్స్‌లో ఫిర్‌దౌస్ విల్లాలో నివాసముంటున్న దిల్షాద్ ఝా అనే వ్యక్తి హైదరాబాద్ ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు మనవడు. వారి వంశానికి చెందిన ప్రిన్స్ షామత్ అలీఖాన్ గత ఏడాది జూలైలో మరణించారు. ప్రిన్స్ షామత్ అలీఖాన్ ఇంట్లో సుమారు 15 ఏండ్లపాటు పనిచేసిన సయ్యద్ ఎజాజ్ ఖాద్రి ఆయన ఆస్తులు కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రిన్స్ షామత్ అలీఖాన్ చనిపోక ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేయించుకుని ఆస్తులు తనవేనని వాదిస్తుండటంతో పాటు తమపై తప్పుడు కేసులు పెట్టాడని దిల్షాద్ ఝా ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారం రోజుల కిందట రోడ్డుపై వెళ్తున్న తమను సయ్యద్ ఎజాజ్ ఖాద్రి అడ్డగించడంతో పాటు ఆస్తులకు సంబంధించిన అంశాన్ని సెటిల్ చేసుకోవాలని, రూ.కోటి ఇస్తానని, లేకుంటే అడ్డుతొలగించుకోవాల్సి ఉంటుందని బెదిరించాడంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# వైద్యుడిగా చలామణి.. కేసు నమోదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 13: డాక్టర్‌గా చలామణి అవుతున్న ఓ వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని జవహర్ కాలనీలో జి.రామకృష్ణ ఎస్‌వీ క్లినిక్ అండ్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో క్లినిక్ నిర్వహిస్తున్నాడు. ఎంబీబీఎస్ డిగ్రీ లేకుండానే.. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నియమాలను ఉల్లంఘిస్తూ రోగులకు మందులు రాయడం, సెలైన్ ఎక్కించడం వంటి వైద్యం చేస్తున్నాడు. క్లినిక్‌పై ఫిర్యాదులు అందుకున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ విభాగం అధికారి ఎం.రాము.. బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# ఆర్థిక ఇబ్బందులతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి..

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 13 : ఆర్థిక ఇబ్బందులతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం, కేశవపురం గ్రామానికి చెందిన తమనపుడి భువన్ (24) నగరంలోని టీసీఎస్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. హైదర్‌నగర్ అడ్డగుట్టలోని రోడ్డు నం.4, అనుపమ హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. భువన్ సోదరికి వివాహమైంది. అతడి తండ్రి చనిపోయాడు. తల్లి పక్షవాతంతో బాధపడుతోంది. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన అతడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WATER PROOFING**

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

**PEST CONTROL**

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

**FINANCIAL SERVICES**

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

**OLD AGE HOME**

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

**TOURS & TRAVELS**

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

**దర్శనం టూర్స్ & ట్రావెల్స్**

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05- చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్ర: 8121682275 / 9849747093. NT-319666

**PLOT FOR SALE**

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా॥ గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

**HMDA PLOTS**

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

**LAND FOR SALE**

★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

**HOUSE FOR SALE**

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

**WANTED**

jobs Apply Now!

★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319437-All

**సెక్యూరిటీ గార్డ్స్ కావలెను**

★పంజాగుట్ట, హిమాయత్ నగర్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & మాదాపూర్‌లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను. ESI, PF కలదు. SBN సెక్యూరిటీ సర్వీస్, పంజాగుట్ట. Ph: 8790888171 / 8686847284. NT-319438

**టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్**

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

**MACHINE FOR SALE**

★బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంటీ 100% 304 స్టెయిన్‌లెస్ స్టీల్ & వేస్ట్ కలెక్షన్ బాక్స్‌తో అమ్మకానికి కలదు. 9841590596. NT-319821

**HOME TUTIONS**

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

**CHANGE OF NAME**

★I, ARAMALLA HIMA BINDHU, W/o. Aramalla Hari Madhav Reddy, R/o. H.No. 1-1-293, Balaji Colony, Mohan Nagar, Kothapet, Hyd., have Changed My Name to BEERAGUDEM HIMA BINDHU. NT-32290

★I, BHANDWALKAR SATISH RAO, S/o. Narayan Rao Bhandalkar, Employed as MTS in Indian Armed Forces Civilian, GE (North), Secunderabad, R/o. H.No. 16-11-298, Mosarambagh, Malakpet, Hyd-36, Telangana, declare that Name of mine has been wrongly written as SATISH RAO in My Service Records and BSATISHRAO in PAN Records. The actual Name of mine is BHANDWALKAR SATISH RAO. NT-311556

★I, SRIKANTH, S/o. Sharanaiah, have Changed My Name to CHATLA SRIKANTH vide Affidavit Dated 12-Feb, 2024 sworn before Notary V.V.Radha Krishna. NT-49380

**CHANGE OF NAME**

★I, KONA SARATH KUMR REDDY, S/o. Kona Gopal Reddy, R/o. D-805, Vertex Panache, Near Akshaypatra, Kokapet, KV Ranga Reddy-500 075, Telangana, that I have Changed My Name to KONA SARATH KUMAR REDDY for all future purposes. NT-311555

★I, BHOGAVALLI RATNA KUMARI, W/o. Bhogavali RPN Chaitanya, R/o. C 102, 275P, Aparna Hill Park Avenues, Near Gangaram Cheruvu, Chanda Nagar, R.R-500 050, T.S. Changed My Name as: EDARA RATNA KUMARI. NT-311534

★I, CHERISHA DHIREN SANGHVI (Old Name), W/o. Jinen Pankaj Bhansari, R/o. H.No. 3-3-900/B, Matru Chhaya, Kutbiguda, Kachiguda, Hyderabad-500 027, T.S., Affidavat No. 38AA275520. I Changed My former Name/Surname of CHERISHA DHIREN SANGHVI to CHERISHA JINEN BHANSARI, W/o. Jinen Pankaj Bhansari (New Name) for future purposes. NT-319722

★I, GANTA SHIVA KALYANI REDDY, W/o. Ganta Vijender Reddy, R/o. H.No. 5-88, Sheriguda, Ibrahimpatnam, R.R. Dist-501 510, T.S. Before Marriage in My School Records, My Name mentioned as SHIVA KALYANI K. and after Marriage My Name Changed to GANTA SHIVA KALYANI REDDY which is mentioned in My Aadhaar Card, Pan Card, Voter ID & Bank Pass Book. Both the Names belongs to me and one only. NT-319731

★I, PUDATA VANITA KUMARI, W/o. Kiran Kumar Pudata, R/o. H.No. 2-59, Mallikarjuna Nagar, Peerzadiguda Municipal Corporation, Medipally (M), Medchal Dist-500 039. In My Passport K4182163, My Name mentioned as PUDATA VANITA KUMARI and in Aadhaar Card No. 305164956972 mentioned as PUDATA VANITA. I have Changed My Name from PUDATA VANITAKUMARI to PUDATA VANITA. NT-313890

**LOST**

★I, SUDDIKATTU MAHA VISHNU, S/o. Kondaiah Suddikattu, R/o. Flat No. 403, Plot No. 1444, GPR Residency, Aishwarya Constructions, Near Nagole Metro Station, Uppal Bhagayath, Medchel-Malkajgiri, TS-500 039. Lost My Passport at Chaithanyapuri, Hyderabad. Passport Number: T4834345. If found, please Call: 9949172759. NT-311557

★I, SHEELA LALCHAND CHANDIRAMANI, W/o. Lalchand Chandiramani, R/o. Flat No. 304, 2nd Floor, Cauvery Apts., H.No. 1-2-66/1 has Lost Document of Sale Deed vide Document No. 1140 of 2004 and Sale deed Link Document No. 2411 of 1999 of Book-1, Registered at S.R.O. Chikkadapally, while going from residence to take xerox has Lost the above mentioned Original Documents. If found, pls. Call: 9032863412. NT-311533

★I, K.GANESH, S/o. Kanuka Sri Ramulu, R/o. H.No. 11-17-117, Road No. 5, Venkateshwara Colony, Bhagath Singh Nagar, Saroornagar, R.R. Dist. I Lost My Original Pattadar Pass Book bearing No. T30020082137, Khatha No. 61089, while shifting of My house from Dilsukhnagar to Saroornagar on 04-02-2024. If anybody found, pls. Cont: 8688333355. NT-319728

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/- Call: 9848077857

సత్వరపు, పేరెంట్లాలో : 9182777202 | బంజారాహిల్స్, E.C.I.L.: 9182777125 | జడిమెట్ల, మిధానిపల్లి : 9182777126 | ఉప్పల్, తార్నాక : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | మలక్‌పేట్‌నగర్ : 9182777805 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205



**బ్యాంక్ ఆఫ్ ఇండియా**

10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఏ.సి.గార్డ్స్, హైదరాబాద్-500004. ఫోన్: 040-23317312/13 ఇ-మెయిల్: AssetRecovery.Telangana@bankofindia.co.in

**ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించే ప్రకటన**

NCLT/లిక్విడేషన్ క్రింద కంపెనీ ఉన్నప్పుడు మరియు సంబంధిత పార్టీలు మాత్రమే ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించుట కొరకు నమూనా

రుణగ్రహీత సంస్థ M/s. శ్రీ వినాయక పేపర్ అండ్ బోర్డ్స్ లిమిటెడ్ వారు HO రిఫరెన్స్ నం. HO:MCC:SS:2015-16:337 ప్రకారం 10-09-2015న **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క హైదరాబాద్ ప్రధాన శాఖ నుండి మొత్తం రూ. 25.49 కోట్లు వివిధ రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వారు బ్యాంకుకు చెల్లింపు చేయు/తిరిగి చెల్లింపు బాధ్యత నెరవేర్చుటలో విఫలమైనారు మరియు 01-07-2015 తేదీ గల ఉద్దేశపూర్వక ఎగవేతదారుల ప్రకటనపై ఆర్‌బిఐ మాస్టర్ సర్క్యూలర్ ననుసరించి ఉద్దేశపూర్వక ఎగవేత చర్యలకు కూడా పాల్పడినారు. కావునా, బ్యాంక్ **07-09-2023**న దిగువ రుణగ్రహీత సంస్థ యొక్క దిగువ తెలిపిన సంబంధిత పార్టీలను ఉద్దేశపూర్వక ఎగవేతదారులుగా ప్రకటించడం జరిగింది మరియు వారి వివరాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు తెలియజేయడం జరిగింది.

1) పేరు: శ్రీ దేబబ్రాత కాంత
రుణగ్రహీత సంస్థలో హోదా: ప్రమోటర్ డైరెక్టర్/గ్యారంటార్
13-02-2024 నాటికి కాంట్రాక్చువల్ వడ్డీతో రుణ బకాయి మొత్తం: రూ. 45,14,54,095.58
చిరునామా: B-2b-293/B2/P8/97, ప్రశాంత్ నగర్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.

2) పేరు: శ్రీ సృజన్ గారపాటి, తండ్రి: రామచంద్ర ప్రసాద్ గారపాటి
రుణగ్రహీత సంస్థలో హోదా: ప్రమోటర్/మేనేజింగ్ డైరెక్టర్
13-02-2024 నాటికి కాంట్రాక్చువల్ వడ్డీతో రుణ బకాయి మొత్తం: రూ. 45,14,54,095.58
చిరునామా: 8-3-979/1 నుండి 6, ఫ్లాట్ నం. 107, బ్లాక్ B, విష్ణు స్ప్రెండర్, శ్రీనగర్ కాలనీ, HP గ్యాస్ రోడ్డు, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.

3) పేరు: శ్రీ క్రిస్టిపాటి రమణయ్య, తండ్రి: శ్రీ క్రిస్టిపాటి సుబ్బారాయుడు
రుణగ్రహీత సంస్థలో హోదా: ప్రమోటర్ డైరెక్టర్
13-02-2024 నాటికి కాంట్రాక్చువల్ వడ్డీతో రుణ బకాయి మొత్తం: రూ. 45,14,54,095.58
చిరునామా: 41-29/2-12a, చలసాని నగర్, రాణిగారి తోట, కృష్ణలంక, విజయవాడ (అర్బన్), కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520013.

4) పేరు: శ్రీ వెంకట కృష్ణా రెడ్డి గోసల
రుణగ్రహీత సంస్థలో హోదా: ప్రమోటర్ డైరెక్టర్/గ్య